# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 26 ఏప్రిల్ ,2024,పేజీలు 06


## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు తమ వంతు పాత్ర పోషించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి, 25 ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ.,ఆర్&ఆర్) డి.చంద్రకళ, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తరువాయి....2లో

# సాధారణ ఎన్నికలు 2024 ఏర్పాట్లపై పరిశీలన



**- సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర విజయ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 25 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ దోత్రే జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అదనావు కలెక్టర్ దీపక్వారితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు సమీకృత జిల్లా కార్యాలయం భవనంలో కలెక్టర్ ఛాంబర్ లో సమావేశమై సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల పైన ఏమైనా సందేహాలు ఫిర్యాదులు ఉంటే చరవాణి నెంబర్ 8523876384ను సంప్రదించవచ్చని తెలిపారు. ఆదిలాబాద్ లోని పెనుగంగా అతిథి గృహంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నేరుగా కలవవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఆక్టివిటీస్ లో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ వద్ద జిల్లా ఎన్నికల అధికారితో కలిసి ఫోటో దిగారు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరిశీల కులకు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు స్థానిక తహసిల్దార్ దేశ్ పాండే సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మే 13న “నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను”

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి మే 13న జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.),003- బెల్లంపల్లి (ఎస్.సి.), 004- మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలోని అర్హత గల ప్రతి ఒక్కరు “నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను” అనే నినాదంతో తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన సదస్సులో కె. చిన్నయ్య, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్లతో కలిసి



జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమశాఖ అధికారి పాల్గొన్నారు. తరువాయి...4లో

# విద్యార్థులలో ప్రతిభను గుర్తించి రాణించేలా ప్రోత్సహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**

**మంచిర్యాల,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి తదనుగుణంగా వారికి తగు సూచనలు, సలహాలు ఇస్తూ అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో నిర్వహించి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారి లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదల, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, వారి ఎలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా పర్యవేక్షిస్తూ సన్మార్గంలో ఉండే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ.జి.ఎం. ఆనం చైతన్యరావు, ప్రిన్సిపల్



మామిడిశెట్టి కవిత, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రావణి, పాఠశాల ప్రతినిధులు వెంకటస్వామి, సంతోష్కుమార్, రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతకు గురి కాకుండా ప్రజలు తగు చర్యలు తీసుకోవాలి.. కలెక్టర్ రాజర్షి షా.



**అదిలాబాద్ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్**

ఎండల తీవ్రత రోజు రోజుకు ఎక్కువ వుతున్నందున జిల్లా ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, తెలిపారు. ఎండ తీవ్రతకు గురి కాకుండా జాగ్రత్తలు పాటిద్దామని అన్నారు.

### వడదెబ్బ లక్షణాలు,ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

ఆరుబయట పనిచేసేవారు సూర్యరశ్మి నుంచి కాపాడుకొనేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.తరచూ నీళ్ళు తాగుతూ ఉండాలి. బయటకు వెళ్ళేటపుడు వెంట మంచి నీళ్ళు తీసుకెళ్లాలి.వేసవిలో ఎక్కువగా నిమ్మ రసం కొబ్బరి నీళ్ళు వంటివి సేవిస్తూ ఉండాలి. తెలుపు రంగు మరియు లేత వర్ణములు కలిగిన పలుచని కాటన్ వస్త్రాలని దరించాలి.తలకు వేడి తగలకుండా టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు చుట్టుకోవాలి. పలుచని మజ్జిగా, గ్లూకోజ్ నీరు, చిటికెడు ఉప్పు చెంచా చెక్కెరను ఒక గ్లాసు నీటిలో కలుపుకొని ఇంటిలోనే తయారు చేయబడిన ఓ.ఆర్.యస్ ద్రావణం త్రాగినట్లైతే వడదెబ్బ నుంచి సత్వర ఉపశమనం కలుగుతుంది.వడదెబ్బ తగిలిన వారిని నీడలో,చల్లని ప్రదేశాలలో ఉంచాలి. శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది కావున సాధారణ ఉష్ణోగ్రత తగ్గేవరకూ తడిగుడ్డతో తుడుస్తూ ఉండాలి.చంటి పిల్లలు,గర్భిణీలు,చిన్న పిల్లలు,వృద్దులు అనారోగ్యంతో ఉన్నవారు వడగాల్పులకు గురికాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వడదెబ్బకు గురి అయినవారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. జిల్లా కలెక్టరేట్‌లో, ముఖ్యమైన ప్రదేశాలలో టీస్టిపిఎస్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఎల్ఈడి వాతావరణ బోర్డులలో సూచించబడు కలర్ కోడ్‌ల ద్వారా జారీ చేయబడు హెచ్చరికలను,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

### ఎండ తీవ్రంగా ఉన్నపుడు చేయకూడనివి:

ఎండలో తిరగకూడదు. బాగా ముదురుగా ఉండే రంగు దుస్తులు ధరించకూడదు.కాఫీలు,టీలు అధిక వేడిమి సమయంలో సేవించడం మంచిది కాదు.అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలకు వెళ్ళ కూడదు. ఎండ వేడిలో ఎక్కువసేపు పనిచేయకూడదు. మద్య మద్యలో చల్లని ప్రదేశంలో సేదతీరుతూ పనిచేయాలి.తగిన జాగ్రత్తలు లేని, నిల్వ చేయబడిన ఆహార పదార్థాలు అధిక వేడివలన తొందరగా చెడిపోతాయి.వాటిని భుజించవద్దు. లేనిచో డయేరియాకు గురి అయ్యే ప్రమాదం ఉంటుంది. ఎండలో పార్క్ చేయబడిన కారులో చిన్న పిల్లలను, వృద్ధులను , ఆరోగ్యం బాగాలేని వారిని ఎక్కువ సేపు ఉంచకూడదు.తలపై రక్షణ (గొడుగు/టోపీ/రుమాలు) లేకుండా ఎక్కువ సేపు ఎండలో ఉండకూడదు. వడదెబ్బ తగిలిన వారిని వేడి నీటిలో తడిపిన గుడ్డతో తుడువకూడదు. వడదెబ్బ తగిలిన వారిని సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లటలో ఆలస్యం చేయకూడదు.ఈ జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు అత్యవసరమైతేనే తప్పా బయటకు రాకూడదని ప్రజలను కోరారు.


## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు తమ వంతు పాత్ర పోషించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**



**మొదటి పేజి తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003- బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలతో పాటు వేసవి దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సూక్ష్మ పరిశీలకులు, రక్షణ దళాలు, వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 85 సంఎఎల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగుల కొరకు హెూమ్ ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో 116 మంది వయోవృద్ధులు, 216 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా సహాయ రిటర్నింగ్ అధికారుల ద్వారా దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హెూమ్ ఓటింగ్ సంబంధిత వివరాలను రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి అధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసినందున 26వ తేదీన నామినేషన్లను పరిశీలించడం జరుగుతుందని, 29వ తేదీ వరకు ఉపసంహరించుకోచ్చని, మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. మే 13వ తేదీన ఉదయం 7 గంఎఎల నుండి సాయంత్రం 4 గం?ల వరకు పోలింగ్ జరుగుతుందని, రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలు, ర్యాలీలు, సమావేశాలలో వేసవి దృష్ట్యా త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన, ఇతర ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు కంట్రోల్ రూమ్, సి-విజిల్ ద్వారా స్వీకరించి 100 నిమిషాల లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 30వ తేదీన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ ర్యాండమైజేషన్, మే 12వ తేదీన 3వ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర విధులు నిర్వహిస్తున్న వారు, ఎన్నికల విధులలో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం అభ్యర్థికి గరిష్టంగా నిర్ధారించిన ఖర్చు పరిమితిని మించకుండా చూసుకోవాలని, ఎన్నికల ప్రచారం సందర్భంగా సభలు, సమావేశాలకు వినియోగించే సామాగ్రి, ప్రచారం కొరకు ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, హెూర్డింగ్స్, స్టిక్కర్లు, ప్రకటనలు, సోషల్ మీడియాతో కలిపి ఇతరత్రా అన్ని రకాల ప్రచార సాధనాలకు నిర్దేశించిన ధరల ప్రకారం లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణకు అనుమతి కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దినపత్రికలు, కేబుల్ ఛానళ్ళలో ప్రకటనలు, డిజిటల్ వాహనాల ప్రదర్శన కొరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలట్ కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన బృందాల ద్వారా 24 గం.లు పర్యవేక్షించడం జరుగుతుందని,ఎన్నికలను ప్రభావితం చేసే అంశాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థులకు ఈ నెల 29న సెయింట్ జాన్స్ హై స్కూల్ లో స్కాలర్ షిప్ టెస్ట్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్.: విద్యారంగంలో శరవేగంగా వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవుతున్న నేటి తరం విద్యా విధానానికి అనుకూలంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న రామకృష్ణాపూర్ సెయింట్ జాన్స్ హై స్కూల్ పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈనెల 29 సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తుంది, ఒకటో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఈ స్కాలర్ షిప్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి మెరిట్ ఫీజులో భారీగా రాయితీని కల్పించనున్నారు,టెస్టుల్లో 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సదరు విద్యార్థి చేరే తరగతి నుండి పదవ తరగతి వరకు పూర్తిగా విద్యను అందించడం జరుగుతుంది అని పాఠశాల ప్రిన్సిపల్ పొన్నాల సుమన్ తెలిపారు, ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు 9989236655 సంప్రదించాలని తెలియజేశారు.

## మలేరియాను నివారించవచ్చు

**- తగిన జాగ్రత్తలు, వైద్యం తీసుకోవడం తప్పనిసరి**

**- బెల్లంపల్లి యుహెచ్సి వైద్యులు సౌజన్య**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:** మలేరియా వ్యాధి విషయంలో అందరూ జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని బెల్లంపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు సౌజన్య తెలిపారు. గురువారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మలేరియా అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ప్రపంచ మలేరియా దినం సందర్భంగా ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత తెలిపారు.రానున్న సీజన్లో జరభ్రదంమరో రెండు నెలల్లో రానున్నది వర్షాకాలపు సీజన్ అని.. ఈ సీజన్లో మలేరియా విపరీతంగా వ్యాపించే అవకాశం ఉందని వైద్యులు సౌజన్య తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల్లో ఈ ప్రమాదం ఎక్కువగా పొంచి ఉంటుందని చెప్పారు. ఇందుకు సరైన వైద్యం తీసుకోవడం ద్వారా, తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్షణ పొందవచ్చని వివరించారు.

### సెలబ్రల్ మలేరియాతో జాగ్రత్త

కళాశాల జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి శ్రీలత మాట్లాడుతూ, సెలెబ్రెల్ మలేరియా పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇది మెదడుకు చేరి కోమాకు వెళ్లే ప్రమాదం ఉంటుందని చెప్పారు. తగిన అవగాహనతో ఉండాలని అన్నారు. వ్యక్తిగత వైద్యం కంటే ఆసుపత్రి వైద్యం పొందడం ఉత్తమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగం బోధకులు ఎం గోపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాస్, డాక్టర్ బి ప్రవీణ్ కుమార్, దుర్గం తిరుపతి, భానేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలి

### - తహసీల్దార్ విజయ్ కుమార్



**సిరికొండ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్**

ఓటరు జాబితాను ఎలాంటి తప్పులేకుండా చూడాలి తహసీల్దార్ విజయ్ కుమార్ బీఎల్వోలకు సూచించారు ఈ సందర్భంగా గురువారం సిరికొండ మండల లోని సుంకిడి గ్రామంలో ఇంటి ఇంటి కి ఓటరు సర్వేను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి విలాస్ బీఎల్ వో అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అద్వర్యంలో సైకిల్ ర్యాలీ



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ నందు, ప్రాజెక్ట్ ఆఫీసర్ అద్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అవసరానికి మించి పెట్రోల్ డీజిల్ వాహనాలు ఉపయోగించడం వలన రాబోయే రోజుల్లో పర్యావరణానికి నష్టం వాటిలే అవకాశం ఉన్నందున భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వీలయినంతవరకు అందరు సైకిల్ మీద ప్రయాణం చెయ్యాలని సూచించారు. ఇలా చేస్తే మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకున్న వాళ్ళం అవుతామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలోఆర్‌కెపిఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ రామరాజు,ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచి సెక్రటరీ ఆంజనేయులు, ఓసిపి కార్మికులు పాల్గోనడం జరిగింది.

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన ఖానాపూర్ వాసి

**ఖానాపూర్,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన ఖానాపూర్ వాసి ప్రతిభ కనబరిచాడు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ దంపతుల కుమారుడు చిన్నం మణికంఠ ఇండియా లెవల్ జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ ఓబిసిలో 9300 ల ర్యాంక్ మరియు కామన్ ర్యాంక్ 33640 ఇండియా లెవెల్ ర్యాంక్ పర్సంటేజ్ 97 పాయింట్లు 864.068 సాధించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నం మణికంఠ ను చైర్మన్ దంపతులతో పాటు, ఖానాపూర్ పట్టన పలువురు నాయకులు, వారి బంధువులు అభినందించారు.



## విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించాలి

### - హుషారుగా గ్రాడ్యుయేషన్ డే



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారి లక్ష్యాలను చేరుకునేలా చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్ తెలిపారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని నారాయణ హైస్కూల్లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా వారికి సలహాలు సూచనలు చేస్తు ముందుకు తీసుకెళ్లాని తెలిపారు. అంతే కాకుండా చదువుకునే వయస్సులోనే పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని వారు ఎటువంటి చెడు అలవాట్లకు గురికాకుండ చూడడం తప్పని సరిఅని తెలిపారు. ఏజీఎం ఆనం చైతన్యరావు, స్కూల్ ప్రిన్సిపల్ మామిడిశెట్టి కవితలు మాట్లాడుతూ, గొప్ప పేరు ప్రఖ్యాతలు, 45యేండ్ల చరిత్ర కల్గిన పాఠశాలలో చదవడం గర్వంగా భావించాలని, విద్యారంగంలో నూతన విధానంతో సంచలన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ అమల స్కూల్ ప్రగతి నివేదికను అందించారు. అనంతరం చిన్నారులకు మెడల్స్ అందించి అబినంధించారు. చిన్నారులు చేసిన నృత్యలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ శ్రావణి, హైస్కూల్ డీన్ వెంకటస్వామి, ఏఓ సంతోష్ కుమార్, రాజేందర్, టిచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో మే డే వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపాలిటీలో గురువారం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘంలో బాగామైన తెలంగాణ మున్సిపాల్ కాంట్రాక్ట్ కార్మికులు సంఘం ఆధ్వర్యంలో లో 138వ మే డే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ మే 1వ తేదీన జరగబోయే కార్మికుల దినోత్సవంను కార్మికులు అందరు ఘనంగా జరుపుకోవాలని, కార్మికులు అందరు అధిక సంఖ్యలో పాలుగొని మే డే రోజున జరిగే సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికుల గౌరవ అధ్యక్షులు సత్యం,ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు ఎస్.రాజాం, ఏ.లింగయ్య, నక్క రాయమల్లు , మల్లన్న, మల్లేష్, నర్సయ్య,రమేష్,రాము, సత్యనారాయణ, చిన్న,శ్రీనివాస్,రాములు, తదితరులు పాలుగోన్నారు.

## బెల్లంపల్లి సిఓఈలో కొనసాగుతున్న విజయ పరంపర

● జెఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన 9 మంది విద్యార్థులకు అడ్వాన్స్‌కు అర్హత ● 80శాతం మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలతో ఆదర్శంగా నిలుస్తున్న సి ఓ ఈ బెల్లంపల్లి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ)గురువారం విడుదలచేసిన జేఈఈ మెయిన్స్ సెకెండ్ సెషన్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థులు సత్తా చాటారు.9 మంది విద్యార్థులు ఉత్తమ పర్సెంటెయిల్ పొంది అడ్వాన్స్ కు అర్హత సాధించిననట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో దుర్గం చరణ్ తేజ్ 85.04 పర్సెంటైల్‌తో జాతీయ స్థాయిలో 11733 క్యాటగిరీ ర్యాంకు సాధించి కళాశాల టాపర్‌గా నిలువగా ఆడె నవనీట్ 16301 ర్యాంకుతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. తరువాతి స్థానాల్లో వరుసగా తీగల అశ్రిత్(83.64),దుర్గం అఖిరనందన్(75.50),రామటెంకిశివ(73.27),వెల్తూరి అఖిల్ (72.87),బత్తుల మధు(69.76),ఎరిగిరాల సాయిచరణ్(65.62) ,లింగంపల్లి అంజి-(63.39),విద్యార్థులు తరువాతి స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచడమే కాకుండ 9 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం అభినందనీయమని ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఆనందం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా వారు ఫోన్ ద్వారా విద్యార్థులను,ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు.జెఈఈ మెయిన్స్-2024 మొదటి సెషన్ జనవరి 27 నుండి 31 వరకు,2వ సెషన్ ఏప్రిల్ 4 నుండి 9వరకు జరిగింది.ఈ రెండింటిలో ఉత్తమ ఫలితాన్ని తీసుకొని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కటాఫ్ పర్సెంటైల్ తో అడ్వాన్స్ కు అర్హత ఇచ్చినట్లు తెలిపారు.మే 26న జేఈఈ అడ్వాన్స్ పరీక్ష నిర్వహిస్తారు.దీనిలో ప్రతిభ చూపిన వారికి దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటిలలో అడ్మీషన్స్ ఇస్తారు.సిఓఈలో 37మంది ఎంపిసి వియిద్యార్థుల్లో 9మంది ఐఐటి అడ్వాన్స్ కు ఎంపిక కాగా ఇప్పటికే 5 మంది అజిమ్ ప్రేమ్ జి బెంగుళూర్ లో అండర్ గ్రాడ్యుయేషన్ , మరో ఫోరెన్సిక్ సైన్స్ లో అడ్మిషన్స్ సాధించడం విశేషం. మిగిలిన విద్యార్థులు ఎఫ్సెట్, సి యూ సెట్, ఐసర్, నైసర్, ఐయం యు వంటి జాతీయస్థాయి ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ కళాశాలలో తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం 80 శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు పొందటంతో బెల్లంపల్లి సీఓఈ కి రాష్ట్రంలో మంచి గుర్తింపు లభించింది. అంతేకాకుండా తల్లిదండ్రుల్లో ఇక్కడ అడ్మిషన్ తమ పిల్లలకు వచ్చేలా ప్రత్యేక తర్ఫీదు ఇప్పించడం ఈ కళాశాల ప్రతిష్టను అంచనా వేయవచ్చు. ఫలితాలు వెల్లడించిన సందర్భంగా గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,అధ్యాపకులతో కలిసి విద్యార్థులకు పుష్పగుచ్చాలతో అభినందించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

వెంకట్రావుపేట. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో వెంకట్రావుపేట గ్రామంలో.. గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా. వైద్యాధికారి డాక్టర్ సతీష్. మాట్లాడుతూపరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత . దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ప్రతి వారానికి ఒక రోజు శుక్రవారం చేపట్టవలసిన డ్రై డే ప్రాముఖ్యత గురించి,ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.. లక్మణ్ స్వామి, హెల్త్ సూపర్ వైజర్ మార్త, ఫార్మాసిస్ట్ సునీత, ఎం ఎల్ హెచ్ పీ లు , హెల్త్ అసిస్టెంట్లు యం.ఏ.గఫూర్ , వేణు , ఇసాక్ అహ్మద్ , ఏఎన్ఎం లు . ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

## మే 13న "నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను"

### జిల్లా ఎన్నికల అధికారి,
### - జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి...**




ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. దేశాభివృద్ధికి పాటు పడే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. మే 13న జరుగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇందు కొరకు పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వాలంటీర్ల ఏర్పాటుతో పాటు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, గర్భిణులు, వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, ప్రత్యేక వరుస ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రవాణా సదుపాయం లేని గ్రామాలకు పోలింగ్ కేంద్రాలకు వచ్చేందుకు, తిరిగి వెళ్ళేందుకు రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. 85 సం॥ల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని, అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 18 సం.లు వయస్సు నిండి ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న వారు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు, అర్హత గల ప్రతి ఒక్కరు నగదు, మద్యం, కుల, మత, ప్రాంతాలు లాంటి ప్రలోభాలకు గురి కాకుండా, నిర్భయంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఓటు వినియోగించుకోవాలని, వివిధ ప్రసార, ప్రచార కార్యక్రమాలు, కళాజాత ప్రదర్శనల ద్వారా ఓటు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ఓటరు సెల్ఫీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు సెల్ఫీ దిగి వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా అర్హత గల



వారందరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కళాజాత బృందం వారు ప్రదర్శించిన ఆట-పాట అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, వయోవృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పి ఆర్ సి కమిటీ చైర్మన్ నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధులు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 25 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రకటించే 2వ పి ఆర్ సి కు గాను ప్రభుత్వం నియమించిన పిఆర్సి చైర్మన్ శివశంకర్ కమిటీ ఆహ్వాన మేరకు హైద్రాబాద్ బి ఆర్ కె భవన్ యందు జరిగిన సమావేశంలో టి ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర శాఖ గిరిజన సంక్షేమ శాఖ, గజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ , రాష్ట్ర శాఖ ప్రతినిధులతో గురువారం సమావేశం జరిగింది. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు గురుకుల పాఠశాలల మాదిరిగా పే స్కేల్స్ వర్తింపచేయాలని ఇరు సంఘాల నాయకులు పిఆర్ సి చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఆశ్రమ పాఠశాలల గురుకుల పాఠశాలల పని తీరు వాటి మధ్య వ్యత్యాసం గురుంచి స్పష్టంగా చైర్మన్ వివరించడం వివరించడం జరిగింది.. ఈ సమావేశంలో టి ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర శాఖ , గిరిజన సంక్షేమ గజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ చేసిన సూచనలుసలహాలు ఆమోద్యయోగంగా ఉన్నాయని,సానుకూలంగా పిఆర్సి కమిటి స్పందించిందని సంఘ నాయకులు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి లో తగిన న్యాయం చేస్తామని పిఆర్సి కమిటీ హామీ ఇచ్చినట్టు నాయకులు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి డి.వి రావు,రాములు నాయక్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ బయ్యన్న,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అశోక్ కుమార్ రాష్ట్ర గిరిజన సంక్షేమ గజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ శ్రీరాములు సంఘ ప్రతినిధులు డి సుధాకర్, భోజరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు

**వాంకిడి, ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్**




మండలం జైత్ పూర్ బోర్ద గ్రామం శివారులో గురువారం సాయంత్రం పేకాట స్థావరాలపై వాంకిడి ఎస్ఐ సాగర్ దాడులు నిర్వహించారు. బోర్ద గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 10మందిని వాంకిడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ. 3530/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా పేకాట, మట్కా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాగర్ హెచ్చరించారు.

## నిర్మల్ ఆర్టీసీ డిపోకు
## ఒక్కరోజే రూ.40,51,267 ఆదాయం

**నిర్మల్ ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్**



ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బంది అందరి సహకారంతోనే నిర్మల్ డిపోకు భారీగా ఆదాయం సమకూరుతుందని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డిగురువారం తెలిపారు. నిర్మల్ డిపోకు ఒక్కరోజే రూ.40,51,267 ఆదాయం సమకూరిందని నిర్మల్ డిపో నుండి ఏ పీ లోని అమలాపురం, ఉదయగిరి, కందుకూరు, పామూరు, గుంటూరు, ఒంగోలు రూట్లతో పాటు ఇతర రూట్ల ద్వారా ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందిని ఆమె అభినందించారు.

## బైపాస్ లింకు రోడ్డు కు బి టీ వేయాలి

### - భారత ప్రజాతంత్రం యువజన సమాఖ్య డివైఎఫ్ఐ

**వాంకిడి, ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్,**



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రనికి కుతవేటు దూరంలో ఉన్న నాలుగు వరుసల రహదారి కి బైపాస్ లేక పోవడం ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది,ఉన్న గుండి లింకు రోడ్డు కు సరైన సౌకర్యం లేదు, గతంలో బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదానికి సర్వీస్ రోడ్లుగా గుండి ఇచ్చారు, ఆ రోడ్డు గుండ వెళ్లాలంటే గుంతలో పడాల్సిందే రోడ్డు మొత్తం దుమ్ముతో ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గతంలో డి బి ఎల్ కంపెనీవారు బై పాస్ కు లింక్ అయినా గుండి రోడ్డుకు బి టీ చేస్తామని సర్వీస్ రోడ్డు ఇస్తామని అన్నారు, ఇప్పుడు కంపెనీ మొత్తం లేపి చేతులు దుల్పేసుకొన్న డి బి ఎల్ కంపెనీ యాజమాన్యం వెళ్లి పోయారు,వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని తక్షణమే బైపాస్ కు లింక్ అయిన రోడ్డు కు బి టీ వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కుము రం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీగా కోరుతున్నామన్నారు.

## ఇంటర్ మార్చి - 2024 ఫలితాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం

### -విద్యార్థులను అభినందిన నరేందర్

**నిర్మల్ ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎం.పి.సి . విభాగంలో 470 మార్కులకు గాను బి. రుతిక 467, ఎస్. హిమబిందు 467, డి. సాహితి 467, జె. నవ్యశ్రీ 466, సి.ఎచ్ . సంపద 466, ఎన్. శ్రీభావన 466, ఎస్. పుష్పాంజలి 465, ఏం. రిషిత 465 మార్కులతో 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. ఇంతేకాక 13 మంది విద్యార్థులు 460 పైగామార్కులు సాధించండం విశేషం. జూనియర్ ఇంటర్మీడియట్ బై .పి .సి . విభాగంలో 440 మార్కులకు గాను ఎస్. కవల్ ప్రీత్ కౌర్ 437, ఏం. ప్రీతి 437 , సాహిస్తా తరన్నం 436 మార్కులతో ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా 8 మంది విద్యార్థులు 430 పైగామార్కులు సాధించడం మరో విశేషం. సీనియర్ ఇంటర్మీడియట్ ఎం.పి .సి . విభాగంలో 1000 మార్కులకు గాను మారియా మహావీన్ 991 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్మీడియట్ బై .పి .సి . విభాగంలో 1000 మార్కులకు గాను ఎం. సాధన 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలోనిలిచారు. పోటీ పరీక్షలతోపాటుగా ఐ.పి ఇ .లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో ఘన విజయం సాధించడం నాకు ఎంతో అనందంగా ఉన్నది. రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచిన మరియు అత్యుత్తమ మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను ఆల్ఫోర్ విద్యాసంస్థల అదినేత నరేందర్ మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.



## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**నిర్మల్ ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్**

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సిఎంఆర్ సరఫరా, ధాన్యం కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్టం



మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరాను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గత వారం రోజులుగా మిల్లింగ్ ప్రక్రియను చేపట్టని మిల్లుల నుండి ధాన్యాన్ని వేరే మిల్లులకు బదిలీ చేయాలని సూచించారు. మిల్లింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థానం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లుల వారీగా ధాన్యం నిల్వలు, మిల్లింగ్, గిడ్డంగులకు పంపిన లోడ్ ల వివరాల రిపోర్టులను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. మిల్లింగ్ కు సంబంధించిన డాటాను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధరకే ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ఓ నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, డీసీఓ నర్సయ్య, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా మార్కెటింగ్ ఏడీ అశ్వాక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించి పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావేష్‌గుప్తా

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను నిస్పక్షపాతంగా నిర్వర్తించి ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావేష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్య, పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, బదావత్ సంతోష్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్తో కలిసి ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జిల్లా అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, చెల్లింపు వార్తలు, సి-విజల్, కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నం.1950 ద్వారా వచ్చే ఫిర్యాదులు, పరిష్కరించిన వివరాలు,ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. తుది ఓటరు జాబితా రూపొందించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వెంటనే ప్రారంభించాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్ అందేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు, వాటిలో నమోదైన ఓట్ల వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని, ముందస్తుగా రూట్ పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించడానికి వీలులేదని, ఈ విషయమై పోలింగ్ సిబ్బందికి తగిన సమాచారం, ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఒకే చోట అధికంగా ప్రజలు గుంపులుగా ఉండకుండా జాగ్రత్త వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల నిబంధన ఖచ్చితంగా పాటించాలని,పోలింగ్ సమయంలో ఎటువంటి అవరోధాలు రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వివిధ రాజకీయ పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు



అధికారులు తప్పనిసరిగా వెళ్లాలని,ప్రచారంలో ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే దిశగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వర్తించాలని, ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు జారీలో నిబంధనలు పాటించాలని, పత్రికలు, ఛానెళ్ళలలో ప్రచురణ, ప్రసారాలకు సంబంధించి సువిధ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పరిశీలించి అనుమతులు జారీ చేయాలని తెలిపారు. అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని, స్టాటిక్, ఫ్లయింగ్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, వీడియో పరిశీలన, అకౌంటింగ్ బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని, తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, నగదు, బంగారం, మద్యం, కానుకలు ఇతరత్రా ప్రభావిత అంశాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా సంబంధిత వ్యక్తులకు రశీదు అందించాలని తెలిపారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్నందున పోలింగ్ కేంద్రాలలోనీడ, త్రాగునీరు, క్యూలైన్లు, ర్యాంపులు, ఓ.ఆర్.ఎస్. ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల సమయంలో ఓటర్లనుప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా ఏర్పాట్లు చేయాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంక్లలో జరిగే అనుమానాస్పద లావాదేవీల వివరాలు పరిశీలించాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఈ.వి.ఎం. యంత్రాలను తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయిలో పోలింగ్‌శాతం నమోదు అయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ద్వారా

# నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్ కుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 25 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమ అందించగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ రైతుల వద్ద నుండి ప్రతి గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా 37 నిర్దేశిత వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి 2 వేల 203 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 183 రూపాయలు కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా రైతులు తమ ఉత్పత్తులను సమీపంలోని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని, విక్రయించే ఉత్పత్తులకు తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. ఏవైనా



సందేహాలు ఉన్నట్లయితే రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రైతులు తాము కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు పాల్గొన్నారు.

## జీపీఎఫ్ బిల్లులను

# వెంటనే విడుదలచేయాలి

**నిర్మల్ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్లో ఉన్న జీపీఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ కోరారు. గురువారం జీపీఎఫ్ కార్యాలయంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నేతలతో కలిసి వినతిపత్రం అందించారు. పొదుపు చేసుకున్న డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాత విధానం ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. పరమేశ్వర్, ఆసిఫ్ అలీ, తదితరులున్నారు.



సూర్య www.suryaa.com
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

## మెళకువలతో ఆయిల్ పామ్ పంట సాగును అభివృద్ధి చేసుకోవాలి

**- భారతీయ ఆయిల్పామ్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు**



**మంచిర్యాల ,ఏప్రిల్25, సూర్య మేజర్ న్యూస్ :**

ఆయిల్పామ్ పంట సాగులో మెళకువలను వినియోగించుకొని పంట దిగుబడిని అభివృద్ధి చేసుకోవాలని భారతీయ ఆయిల్పామ్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా.ఎం.వి.ప్రసాద్, డా. కె. మనోరమ అన్నారు. గురువారం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో తెలంగాణ ఆయిల్పామ్ కన్సల్టెంట్ డా.బి.ఎన్.రావుతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ సాగునీటి వసతితో రాష్ట్రంలో 2 లక్షల ఎకరాలలో పంట సాగు చేస్తున్నారని, ఇందులో 45 వేల ఎకరాలలో తోటలు కాత దశలో ఉన్నాయని, 10 సం.ఎల పైబడిన ఆయిల్ పామ్ పంట నుండి సాలీనా ఎకరాకు 10-12 టన్నుల గెలల దిగుబడి సాధిస్తున్నారని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాల వయస్సు గల ఆయిల్పామ్ తోటలలో మొక్కకు 3 అడుగుల దూరంలో పచ్చిరొట్ట ఎరువుగా నాటుకోవాలని, వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలని, ఎదిగిన ప్రతి చెట్టుకు వేసవికాలంలో రోజుకు 250 నుండి 330 లీటర్ల నీటిని అందించాలని తెలిపారు. 3సం.ల లోపు వయస్సున్న మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లేషన్ సాధనంతో 2 సార్లు కత్తిరించాలని, అవసరం మేరకు ఎండిన, విరిగిన, చీడపీడలు ఆశించిన ఆకులను తొలగించాలని, ఆయిల్పామ్ తోటలలో అంతర పంటలు వేసినట్లయితే సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలని తెలిపారు. ఎదిగిన ఆయిల్పామ్ తోటలలో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన ఆయిల్పామ్ ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను, ఖాళీ ఆయిల్పామ్ గెలలను, పదులో మల్చింగ్ పరచాలని తెలిపారు. తోటలకు నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డి.ఎ.పి., 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్లు, ఒక కేజీ బొరాక్సు విడివిడిగా, నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలని తెలిపారు. పంట సాగు గురించి సమాచారం ఆన్లైన్, మొబైల్యాప్స్ పొందుపర్చడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**ముధోల్,25ఏప్రిల్,సూర్య, మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని చించాల, పి ప్రి, ముద్గల్, న్యూముద్గల్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే



రామారావు పటేల్ గురువారం పరామర్శించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాలకు ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, నాయకులు తదితరులున్నారు.

## స్టేట్ ర్యాంకు సాధించిన సృజనను అభినందించిన ఎఎస్పీ

**భైంసా,ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న గడపాలె అంబాదాస్-సంగీత దంపతుల రెండవ కూతురు సృజన బుధవారం



విడుదల అయిన ఫలితాల్లో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రంలోనే బైపీసీ గ్రూప్లో రెండవ ర్యాంకు సాధించింది.ఈ సందర్భంగా భైంసా ఎఎస్పీ కాంతి లాల్ పాటిల్,సిఐ రాజా రెడ్డి అభినందించారు.ఇక ముందు చదువులో రాణించి మంచి ర్యాంకులు సాధించాలని తల్లిదండ్రులు, గురువులకు పేరు తెచ్చిపెట్టాలని అన్నారు.

## డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుకు ఘన సన్మానం

**భైంసా,ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావును అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ఆంజనేయులు చేస్తున్న సేవ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోజ్ యాదవ్,వెంకూర్ సర్పంచ్ దిగంబర్,ఎవైఎస్ జిల్లా నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆవు పై గొడ్డలితో దాడి చేసిన నిందితుల అరెస్టు

**- కేసు వివరాలు తెలిపిన రూరల్ సీఐ అఫ్జాలోద్దీన్**

**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్**

చల్లూరి దయాకర్, మాలగురిజల గ్రామముకు చెందిని అవును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు కాళ్ళు నరికివేసినరని తేదీ 23.04.2024 న ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ,దర్యాప్తులో భాగంగా అనుమానితులుగా ఉన్న నిందితులు దుగుట వెంకటస్వామి తండ్రి:మల్లయ్య వయస్సు:29 సంవత్సరాలు, కులం నేతకాని వృత్తి కూలీ నివాసం మాలగురిజల గ్రామము బెల్లంపల్లి మండలము,కుమ్మరి కళ్యాణ్ తండ్రి:కిష్టయ్య, వయస్సు:30 సంవత్సరాలు, కులం:నేతకాని వృత్తి:కూలి నివాసం:దుగనేపల్లి గ్రామం బెల్లంపల్లి మండలం విచారించగ , ఇద్దరు గతంలో



అవులను ఎద్దులను దొంగతనం చేసి వాటిని చంపి వాటి మాంసం ని గుర్తు తెలియని వ్యక్తులకి అమ్మి ,డబ్బులు సంపాదించే వారిమని , ఇదే మాదిరిగా తేది 23.04.24 న ఉదయం అందజ 9.30 గంటల సమయంలో కుమ్మరి కళ్యాణ్ ఇంట్లో నుండి ఒక గొడ్డలి, ఒక కత్తి తీసుకుని స్కూటీ పైన ఇద్దరు కలిసి, ఆకుదారి చంద్రశేకర్ ని బటవానపల్లి జి ప ,దగ్గర స్కూటీ మీద ఎక్కించుకుని ముగ్గురు కలిసి రంగపేట గ్రామ శివారులోని ఉప్పర్ల చెరువు దగ్గరలో ఒంటరిగా గడ్డి మేస్తూన్న ఒక అవు ని చూసి, పొదలల్లోకి తీసుకువెళ్ళి పట్టుకోని గొడ్డలితో ఆవు యొక్క నాలుగు కాళ్ళని నరికినారు. తర్వాత ఆవుని చెట్ల పొదల్లో ఉంచేసి ఆవు చచ్చినక రాత్రి వచ్చి దాని మాంసం కోసుకుని అమ్ముకుందాము అని అనుకోని వెళ్లినమని నేరం ఒప్పుకోవడం జరిగింది. ఇట్టి నేరస్తుల పైన గతంలో ఇటువంటి నేరాలు పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయినవి. నెరస్థుల వద్ద నుండి ఒక గొడ్డలి, ఒక కత్తి, రెండు కొబ్బరి తాళ్ళు ఒక స్కూటీ ని పంచుల సమక్షంలో జప్తు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది అని సీఐ తెలిపినారు. మూగ జంతువులను చంపిన, వాటిపై ఎవరైనా దాడులు చేసి గాయపరిచిన వారి పైన చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును అని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జాలోద్దీన్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో తాళ్లగురిజల ఎస్ఐ నరేష్ మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి అధినేత కోదండరాంని కలిసిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ జన సమితి అధినేత, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నుడీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏఎన్ రెడ్డి కాలనీ లో ప్రొఫెసర్ కోదండరాంని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. రాష్ట్ర రాజకీయాలు, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ప్రజలకు ఉద్యమానాయకుడుగా, రాష్ట్ర జెఎసి అధ్యక్షుడిగా సుపరిచితుడని అన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారని సబ్బండ వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి తెలంగాణ సాధనలో కీలక బూమి పోషించారని అన్నారు. ఇందులో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు కొట్టే శేఖర్ ఉన్నారు.

